**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136

RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 | సంచిక : 207 | గురువారం, ఫిబ్రవరి 27, 2025 | ఎడిటర్:వేణుగోపాల్‌రెడ్డి | పేజీలు : 8 | వెల: రూ.2

## హైదరాబాద్‌లో సినీ నటుడు పోసానిని అరెస్ట్ చేసిన ఏపీ పోలీసులు



రాయదుర్గం మై హోం భుజా అపార్టుమెంటులో అరెస్ట్ చేసిన పోలీసులు

సినిమా పరిశ్రమపై విమర్శలు చేశారనే ఫిర్యాదు నేపథ్యంలో అరెస్ట్

పోసానిపై నాన్-బెయిలబుల్ వారెంటును జారీ చేసిన రాజంపేట కోర్టు

## సీఎస్కేని ధోనీ గెలిపించినట్టుగా తమిళనాడు రాజకీయాల్లో విజయ్ ని గెలిపిస్తా: ప్రశాంత్ కిశోర్

తమిళనాడులో రాజకీయ పార్టీ పెట్టిన హీరో విజయ్

ఇవాళ మహాబలిపురంలో టీవీకే పార్టీ తొలి వార్షికోత్సవ సభ

ఒకే వేదికపై కనిపించిన విజయ్, ప్రశాంత్ కిశోర్



# ఈ ఐదు ప్రాజెక్టులు సాధిస్తే కిషన్ రెడ్డికి గండపెండేరం తొడుగుతా: సీఎం రేవంత్

ఢిల్లీలో ప్రధాని మోదీతో తెలంగాణ సీఎం రేవంత్ సమావేశం

సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడిన రేవంత్

ప్రధానికి పలు విజ్ఞప్తులు చేసినట్టు వెల్లడి



ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీతో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సమావేశం ముగిసింది. ఐదు ప్రధాన అంశాలపై ప్రధాని మోదీకి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. మెట్రో విస్తరణ, రీజనల్ రింగ్ రోడ్ కమ్ రైల్ ప్రాజెక్ట్, డ్రైపోర్ట్, రక్షణ రంగ ప్రాజెక్టులకు సహకరించాలని, సెమీకండక్టర్ల ప్రాజెక్టు తెలంగాణకు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ఐపీఎస్ ల కొరతపై ప్రధానికి వినతిపత్రం ఇచ్చారు. అదనంగా 29 ఐపీఎస్ పోస్టులు మంజూరు చేయాలని కోరారు. మూసీ ప్రాజెక్టుకు రూ.20 వేల కోట్లు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఇక ప్రధానితో సమావేశం అనంతరం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... ఐదు రాష్ట్ర విజ్ఞప్తులకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం అవసరం అని స్పష్టం చేశారు. క్యాబినెట్ ఆమోదం తీసుకురావాల్సిన బాధ్యత కిషన్ రెడ్డి, బండి సంజయ్ లదేనని అన్నారు. ఈ ఐదు ప్రాజెక్టులు సాధించుకుని వస్తే కిషన్ రెడ్డికి గండపెండేరం తొడుగుతానని అన్నారు. మెట్రో విస్తరణ అంశం కేంద్ర క్యాబినెట్ ముందుకు రాకుండా కిషన్ రెడ్డి అడ్డుకున్నారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. అటు, బీఆర్ఎస్ నాయకత్వంపైనా రేవంత్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై పిటిషన్ వేసిన రాజలింగమూర్తి హత్యకు గురయ్యారని, కేసు వాదించిన సంజీవరెడ్డి అనుమానస్పద పరిస్థితుల్లో మృతి చెందారని వివరించారు. కేటీఆర్ బిజినెస్ పార్టనర్

(మిగతా 2వ పేజీలో)

# అల్టిమేట్ గా మనందరినీ నడిపించే శక్తి భగవంతుడే: సీఎం చంద్రబాబు

మహా భక్తి ఛానల్ తీసుకువచ్చిన మహా న్యూస్ వంశీ

నేడు నాగార్జున వర్సిటీ వద్ద ప్రారంభోత్సవ కార్యక్రమం

హాజరైన ఏపీ సీఎం చంద్రబాబు



మహా న్యూస్ వంశీకృష్ణ తమ గ్రూప్ నుంచి కొత్తగా మహా భక్తి చానల్ ను తీసుకువచ్చారు. ఈ చానల్ ప్రారంభోత్సవ కార్యక్రమం నేడు గుంటూరు సమీపంలోని నాగార్జున యూనివర్సిటీ వద్ద జరిగింది. ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ, ఈ మహా భక్తి ఛానల్ ప్రజాదరణ పొందాలని ఆకాంక్షిస్తున్నట్టు తెలిపారు. "మహా న్యూస్ వంశీ గురించి నాకు తెలుసు. ఆంధ్రజ్యోతిలో చిన్న రిపోర్టర్ గా చేరిన వంశీ కృష్ణ... అక్కడ్నించి మహా న్యూస్ లోకి వచ్చాడు. ఆ తర్వాత ఎంటర్టైన్మెంట్ చానల్ పెట్టాడు. ఇవాళ మహా భక్తి ఛానల్ ఏర్పాటు చేసి చరిత్ర సృష్టించాడు. అందుకు ఆయనను అందరి తరపున మనస్ఫూర్తిగా అభినందిస్తున్నారు. కొన్ని సార్లు చిన్న చిన్న వ్యక్తులే అసాధారణమైన శక్తులుగా తయారవుతారు. వంశీకృష్ణ కూడా అలాంటి వ్యక్తే. కృషి, పట్టుదల, తెలివితేటలతో వంశీకృష్ణ ఈ స్థాయికి ఎదిగారు. నాకు తెలిసినంతవరకు అతనికి భయం లేదు. నమ్మిన సిద్ధాంతం కోసం గట్టిగా నిలబడతాడు. అనేక సవాళ్లను వీరోచితంగా ఎదుర్కొన్నారు. ఈ రోజుల్లో అందరికీ ఒత్తిళ్లు

(మిగతా 2వ పేజీలో)



## కేఆర్ఎంబీ సమావేశానికి ఏపీ గైర్హాజరు... స్పందించిన తెలంగాణ అధికారి రాహుల్ బొజ్జా

రేపు మరోమారు సమావేశం కావాలని నిర్ణయం

ఏపీ అధికారులు ఉద్దేశపూర్వకంగా హాజరు కాలేదన్న రాహుల్

తన వాదనలు రికార్డు చేసి కేంద్రానికి పంపించాలన్న బొజ్జా

## రేవంత్ రెడ్డి బాధ్యత గల ముఖ్యమంత్రి అయితే అలా చేయడు: కేటీఆర్ విమర్శ

బాధ్యత ఉంటే ఎస్ఎల్‌బీసీ ప్రమాదం, రెస్క్యూ ఆపరేషన్‌పై దృష్టి సారించేవారన్న కేటీఆర్

ఎన్నికలు, ఢిల్లీ పర్యటనలు అంటూ తిరుగుతున్నారని విమర్శ

ఎస్ఎల్‌బీసీ ఒక డిజైన్ ఫెయిల్యూర్ అని కేసీఆర్ ఎప్పుడో చెప్పారన్న కేటీఆర్





కుంభమేళా చివరి రోజు 1.32 కోట్ల భక్తుల పుణ్యస్నానాలు...

## హెలికాప్టర్లతో పూలు జల్లిన ప్రభుత్వం

కుంభమేళాకు 65 కోట్ల మందికి పైగా వచ్చారన్న యూపీ ప్రభుత్వం


భారత్, చైనా మినహా అన్ని దేశాల జనాభా కంటే ప్రయాగ్‌రాజ్‌కు ఎక్కువ మంది వచ్చారని వెల్లడి

చివరి రోజు భక్తులపై 20 టన్నుల పూలను జల్లినట్లు వెల్లడి

# అల్టిమేట్ గా మనందరినీ నడిపించే శక్తి భగవంతుడే: సీఎం చంద్రబాబు



పెరిగిపోతున్నాయి. విద్యార్థులకు పరీక్షల ఒత్తిడి, ఉద్యోగులకు బాధ్యతల ఒత్తిడి.... ఇలా టెన్షన్లు తట్టుకోలేకపోతుంటాం. అలాంటప్పుడు మనందరం దేవుడిపై భారం వేస్తుంటాం. దేవుడ్ని తలచుకుని ఒక మనో నిబ్బరంతో ముందుకు వెళుతుంటాం. ఈ ఆధునిక కాలంలో ఏఐ వంటి టెక్నాలజీలు వచ్చినా మనశ్శాంతిని ఇవ్వలేకపోతున్నాయి. మనశ్శాంతి కావాలంటే ఆధ్యాత్మికత వల్లే సాధ్యమవుతుంది. ఇప్పుడు మహా న్యూస్ వంశీ మహా భక్తి ఛానల్ ద్వారా ఆధ్యాత్మికతను ముందుకు తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారు. అందుకు ఆయనను అభినందిస్తున్నా. నేటి రోజుల్లో ఎన్నో ఆవిష్కరణలు చేసే శాస్త్రవేత్తలు కూడా ముందు దేవుడి దగ్గరకు వెళ్లి నమస్కారం చేసి తమ ప్రయత్నాలు కొనసాగిస్తుంటారు. అల్టిమేట్ గా మనందరినీ నడిపించే శక్తి భగవంతుడే. అటువంటి భగవంతుడ్ని మనందరిలో ప్రేరేపించే వాతావరణం కల్పించడం కోసం ఇవాళ వంశీ మహా భక్తి ఛానల్ తీసుకువచ్చారు. రాబోయే రోజుల్లో ఈ చానల్ భక్తి భావలను వ్యాపింప చేస్తుందన్న నమ్మకం నాకుంది. ఇవాళ ఎన్డీయే ప్రభుత్వం దేవాలయాలపై శ్రద్ధ పెట్టింది. గత 8 నెలల కాలంలో ప్రతి ఒక్క దేవాలయంలో పవిత్రమైన వాతావరణంలో పూజలు చేయడమే కాకుండా, ఆలయాలన్నీ సమగ్రంగా పనిచేసేలా శ్రీకారం చుట్టాం. మన పిల్లలకు ఆధునిక పరిజ్ఞానం ఎంతో అవసరం... అదంతా సంపద సృష్టికి పనికొస్తుంది. కానీ మానసిక ఆనందానికి ఆధ్యాత్మిక చింతన అవసరం. నేను చాలా కార్యక్రమాలకు వెళ్లాను కానీ... ఈ కార్యక్రమానికి వచ్చాక ఎంతో ప్రశాంతతకు లోనయ్యాను. నా టెన్షన్లన్నీ మర్చిపోయి మళ్ళీ ఒక శక్తి తెచ్చుకుని ఇక్కడ్నించి వెళుతున్నాను. ఇవాళ మహా శివరాత్రి. శివుడ్ని కూడా నేను ఒకటే సంకల్పం అడిగాను. ఈ రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ పేదరికం లేకుండా ప్రతి ఒక్కరూ ఆనందంగా ఉండాలి... సంపద సృష్టించే పరిస్థితి రావాలి... 5.20 కోట్ల మందికి ఆనందం, ఆరోగ్యం ఇవ్వాలని... భారత దేశాన్ని సుసంపన్నం చేయాలని ఆ శివుడ్ని ప్రార్థించాను. అంతకుమించి నాకు ఇంకేమీ కోరికలు లేవు. ఇవాళ నిరంజని అఖాడా మహామండలేశ్వర్ స్వామీ కైలాసానంద గిరి జీ మహారాజ్ సమక్షంలో రుద్రాభిషేకంలో పాల్గొనడం సంతోషం కలిగించింది. ప్రజల్లో ఆనందం కలిగించేందుకు భక్తి చానల్ పెట్టిన వంశీకి అన్ని విధాలుగా సహకరిస్తామని వంశీకి హామీ ఇస్తున్నా... ఓం నమశ్శివాయ" అంటూ చంద్రబాబు తన ప్రసంగం ముగించారు.




# రేవంత్ బాధ్యత గల ముఖ్యమంత్రి అయితే అలా చేయడు: కేటీఆర్ విమర్శ

**బాధ్యత ఉంటే ఎస్ఎల్‌బీసీ ప్రమాదం, రెస్క్యూ ఆపరేషన్‌పై దృష్టి సారించేవారన్న కేటీఆర్**

**ఎన్నికలు, ఢిల్లీ పర్యటనలు అంటూ తిరుగుతున్నారని విమర్శ**

**ఎస్ఎల్‌బీసీ ఒక డిజైన్ ఫెయిల్యూర్ అని కేసీఆర్ ఎప్పుడో చెప్పారన్న కేటీఆర్**

రేవంత్ రెడ్డి బాధ్యత గల ముఖ్యమంత్రి అయి ఉంటే ఎస్ఎల్‌బీసీ ప్రమాదం, రెస్క్యూ ఆపరేషన్‌పై దృష్టి సారించి ఉండేవారని, కానీ ఆయన మాత్రం ఎన్నికలు, ఢిల్లీ పర్యటనలు అంటూ తిరుగుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ప్రమాదాన్ని పక్కన పెట్టి చక్కర్లు కొట్టే రేవంత్ రెడ్డికి పాలన అంటే ఏమిటో తెలుసా? అని మండిపడ్డారు. 'సిగ్గులేదా జీడిగింజ అంటే నల్లగున్నా నాకేటి సిగ్గు' అన్నట్లుగా రేవంత్ రెడ్డి వ్యవహారం ఉందని ఎద్దేవా చేశారు. ఎస్ఎల్‌బీసీ ఒక డిజైన్ ఫెయిల్యూర్ అని కేసీఆర్ ఎప్పుడో చెప్పారని తెలిపారు. రేవంత్ రెడ్డి చూడాల్సింది ఇన్‌స్టాగ్రామ్ రీల్స్ కాదని, కేసీఆర్ చెప్పిన వీడియోను చూడాలని అన్నారు. అప్పుడైనా కొంచెం విషయ పరిజ్ఞానం వస్తుందని అన్నారు. పనులు ఆగిపోవడం వల్ల ఎస్ఎల్‌బీసీలో బేరింగులు పని చేయడం లేదనడం విడ్డూరంగా ఉందని కేటీఆర్ అన్నారు. పనులు ప్రారంభించడానికి ముందు టెక్నికల్ అసెస్‌మెంట్, జీఎస్ఐ సర్వే ఏమైనా చేశారా? అని నిలదీశారు. లేక గుడ్డిగా కమీషన్ల కోసం కక్కుర్తి పడ్డారా? అంటూ ఆరోపణలు గుప్పించారు. ఈ ప్రమాదంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని తాము డిమాండ్ చేస్తే దాని గురించి మాట్లాడకుండా పనికిమాలిన లీకులు, అక్కరకు రాని చిట్‌చాట్ ఎందుకని విమర్శించారు.

# ఈ ఐదు ప్రాజెక్టులు సాధిస్తే కిషన్ రెడ్డికి గండపెండేరం తొడుగుతా: సీఎం రేవంత్

కేదార్ దుబాయ్ లో అనుమానాస్పదంగా చనిపోయారని, ర్యాడిసన్ బ్లూ డ్రగ్స్ కేసులో కేదార్ కీలక నిందితుడు అని రేవంత్ వెల్లడించారు. ఈ మిస్టీరియస్ మరణాలపై కేటీఆర్ ఎందుకు స్పందించడంలేదని ప్రశ్నించారు. వీటిపై ఎందుకు జ్యుడిషియల్ ఎంక్వైరీ కోరడంలేదని నిలదీశారు. కాళేశ్వరం సహా ప్రాజెక్టుల అక్రమాలపై ఇప్పుడేమీ మాట్లాడబోనని, ప్రాజెక్టులపై సాంకేతిక నివేదికలు వచ్చాకే మాట్లాడతానని అన్నారు.

# హైదరాబాద్‌లో సినీ నటుడు పోసానిని అరెస్ట్ చేసిన ఏపీ పోలీసులు



ప్రముఖ సినీ నటుడు పోసాని కృష్ణమురళిని ఆంధ్రప్రదేశ్ పోలీసులు అరెస్టు చేశారు. హైదరాబాద్‌లోని రాయదుర్గం మై హెూం భుజా అపార్టుమెంటులో ఉంటున్న ఆయనను ఏపీలోని రాయచోటి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అరెస్టు చేసి ఏపీకి తరలిస్తున్నారు. పోసానిపై గతంలో అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. సినిమా పరిశ్రమపై విమర్శలు చేశారని స్థానికులు చేసిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసుకు సంబంధించి రాజంపేట కోర్టు పోసానిపై నాన్-బెయిలబుల్ వారెంటును జారీ చేసింది. ఈ నేపథ్యంలో ఈరోజు పోలీసులు రాయదుర్గం చేరుకొని పోసాని కృష్ణమురళిని అదుపులోకి తీసుకున్నారు. రేపు ఉదయం రాజంపేట కోర్టులో హాజరుపరిచే అవకాశముంది. తనను అరెస్టు చేయడానికి వచ్చిన పోలీసులతో పోసాని వాగ్వాదానికి దిగారు. పోలీసులు అతనిని అతికష్టంమీద అదుపులోకి తీసుకున్నారు.

# సీఎస్కేని ధోనీ గెలిపించినట్టుగా తమిళనాడు రాజకీయాల్లో విజయ్ ని గెలిపిస్తా: ప్రశాంత్ కిశోర్



కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ తమిళనాడు రాజకీయాల్లో ప్రవేశించిన సంగతి తెలిసిందే. తమిళగ వెట్రి కళగం (టీవీకే) పేరిట విజయ్ సొంత పార్టీని ప్రకటించాడు. లక్షలాది మంది హాజరైన ఓ భారీ బహిరంగ సభతో తన రాజకీయ ఆగమనాన్ని విజయ్ ఘనంగా చాటాడు. కాగా, వచ్చే ఏడాది తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు జరగనుండగా, విజయ్ తన పార్టీకి ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ సేవలు తీసుకుంటున్నాడని వార్తలు వచ్చాయి. ఇవాళ మహాబలిపురంలో టీవీకే పార్టీ మొదటి వార్షికోత్సవ సభ జరగ్గా... ఈ సభకు ప్రశాంత్ కిశోర్ హాజరుకావడం ఆ వార్తలు నిజమేనని నిర్ధారణ అయింది. ఈ సభలో ఒకే వేదికపై విజయ్, ప్రశాంత్ కిశోర్ కనిపించడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ సభలో ప్రశాంత్ కిశోర్ కాకపుట్టించే వ్యాఖ్యలు చేశారు. ఐపీఎల్ లో చెన్నై సూపర్ కింగ్స్ ను ధోనీ గెలిపించినట్టుగా... తమిళనాడు రాజకీయాల్లో విజయ్ ని గెలిపిస్తానని ప్రతిజ్ఞ చేశారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో విజయ్ పార్టీ టీవీకేని గెలిపించి ధోనీ కన్నా పాప్యులర్ అవుతానని వ్యాఖ్యానించారు. ఎన్నికల వ్యూహకర్తగా ప్రశాంత్ కిశోర్ కు ఉన్న ట్రాక్ రికార్డు అందరికీ తెలిసిందే. కాగా, తమిళనాట అసెంబ్లీ ఎన్నికల్లో విజయ్ సారథ్యంలోని టీవీకే పార్టీ... అన్నాడీఎంకేతో పొత్తు పెట్టుకుంటుందని ప్రచారం జరుగుతోంది. డీఎంకే, బీజేపీలపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పిస్తున్న విజయ్... అన్నాడీఎంకేపై సానుకూల దృక్పథంతో ఉన్నట్టు తెలుస్తోంది.

# కేఆర్ఎంబీ సమావేశానికి ఏపీ గైర్హాజరు...

## స్పందించిన తెలంగాణ అధికారి రాహుల్ బొజ్జా

**రేపు మరోమారు సమావేశం కావాలని నిర్ణయం**

**ఏపీ అధికారులు ఉద్దేశపూర్వకంగా హాజరు కాలేదన్న రాహుల్**

**తన వాదనలు రికార్డు చేసి కేంద్రానికి పంపించాలన్న బొజ్జా**

కృష్ణా నదీ యాజమాన్య బోర్డు చైర్మన్ అతుల్ జైన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని జలసౌధలో కేఆర్ఎంబీ సమావేశం జరిగింది. ఈ భేటీలో తెలంగాణ నీటి పారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా, ఈఎన్సీ (ఇంజినీర్ ఇన్ చీఫ్) అనిల్ కుమార్ పాల్గొన్నారు. నేటి సమావేశానికి ఆంధ్రప్రదేశ్ నుంచి అధికారులు హాజరు కాలేదు. ఈ నేపథ్యంలో రేపు మరోమారు సమావేశం కావాలని నిర్ణయించారు. ఆంధ్రప్రదేశ్ నుంచి అధికారులు ఎవరూ హాజరు కాకపోవడంపై రాహుల్ బొజ్జా స్పందించారు. సమావేశం ఏర్పాటు చేస్తే ఏపీ అధికారులు ఉద్దేశపూర్వకంగానే హాజరు కాలేదని ఆరోపించారు. తన వాదనలను రికార్డు చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించాలని కోరారు. కాగా, శ్రీశైలం, నాగార్జున సాగర్ నుంచి మే వరకు తమకు 55 టీఎంసీల నీరు కావాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కోరగా, తమకు 63 టీఎంసీల నీరు కావాలని తెలంగాణ ప్రభుత్వం కోరింది.

# కుంభమేళా చివరి రోజు 1.32 కోట్ల భక్తుల పుణ్యస్నానాలు...

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఈరోజు మహాకుంభమేళా త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించిన భక్తులపై సుమారు 20 క్వింటాళ్ల పూలను హెలికాప్టర్లతో వెదజల్లినట్లు ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తెలిపారు. ఈరోజు కుంభమేళా ముగుస్తోంది. ఈ నేపథ్యంలో యూపీ శాసనమండలిలో యోగి ఆదిత్యనాథ్ మాట్లాడుతూ, మక్కాకు ఏడాదికి 1.4 కోట్ల మంది, వాటికన్ సిటీకి 80 లక్షలమంది వెళుతుంటారని గుర్తు చేశారు. అయోధ్యకు గత 52 రోజులలో 16 కోట్ల మంది వచ్చారని వెల్లడించారు. ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం అంచనా ప్రకారం మహాశివరాత్రి సందర్భంగా ఈరోజు సాయంత్రం నాలుగు గంటల వరకు 1.32 కోట్ల మంది కుంభమేళాలో పుణ్యస్నానాలాచరించినట్లు వెల్లడించింది. భారత్, చైనా మినహా ప్రపంచంలోని అన్ని దేశాల జనాభా కంటే ఎక్కువ మంది ప్రయాగ్‌రాజ్‌ను సందర్శించినట్లు తెలిపింది. కుంభమేళాకు వచ్చిన భక్తుల సంఖ్య 65 కోట్లు దాటినట్లు తెలిపింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సహా పలువురు ప్రముఖులు కుంభమేళాలో పుణ్యస్నానమాచరించినట్లు వెల్లడించింది. 37 వేల మంది పోలీసులు, 14 వేల మంది హెూంగార్డులు కుంభమేళా కోసం విధులు నిర్వర్తించినట్లు తెలిపింది. 2,750 ఏఐ ఆధారిత సీసీటీవీలు, మూడు జల్ పోలీస్ స్టేషన్లు, 18 జల్ పోలీస్ కంట్రోల్ రూంలను, 50 వాచ్ టవర్లతో భద్రతను పర్యవేక్షించినట్లు తెలిపింది.

# అనంతపురం శ్రీ గంగమ్మ జాతరలో భక్తులకు అన్ని వసతులు కల్పించాలి

**అన్ని శాఖల అధికారులు వారి విధులను సక్రమంగా నిర్వర్తించాలి**

**భక్తులకు త్రాగునీటి సమస్య లేకుండా చూడాలి**

**శానిటేషన్ పై ప్రత్యేక శ్రద్ధ చూపాలి**

**అన్ని ప్రాంతాల నుండి ఎక్కువ ఆర్టిసి బస్సుల రవాణా సౌకర్యాన్ని కల్పించాలి**

**ఎటువంటి వాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ యంత్రాంగం గట్టి నిగా పెట్టాలి**

**రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**







లక్కిరెడ్డిపల్లె, జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 26:– అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డి పల్లి మండలం అనంతపురం గ్రామంలో జరిగే శ్రీ గంగమ్మ జాతరలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు చక్కగా చేపట్టాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి లక్కిరెడ్డిపల్లె గంగమ్మ జాతర సందర్భంగా గంగమ్మ దేవస్థానం నందు భక్తుల వసతులకు సంబంధించి వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... ఫిబ్రవరి 28 నుంచి మార్చి 2వ తేదీ వరకు లక్కిరెడ్డిపల్లి మండలం, అనంతపురంలో జరిగే శ్రీ గంగమ్మ జాతరలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలవకుండా ముందస్తు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలన్నారు.ఇతర రాష్ట్రాల నుంచి గంగమ్మ జాతరకు భక్తులు అధిక సంఖ్యలో హాజరవుతారని భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఎటువంటి సంఘటనలు జరగకుండా పోలీస్ యంత్రాంగం పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. భక్తులకు నీటి సమస్య తలెత్తకుండా ఆర్డబ్ల్యూఎస్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అవసరమేరకు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలన్నారు. విద్యుత్ అంతరాయం కలుగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఏపీ ఎస్పీడీసీఎల్ అధికారులకు సూచించారు. జాతర సందర్భంగా 24 గంటలు విద్యుత్ ఉండే విధంగా తగు చర్యలు తీసుకోవాలన్నారు.ముఖ్యంగా మహిళలు, వృద్ధులు ఎక్కువ సంఖ్యలోజాతరకు హాజరవుతారని వారికి వైద్య పరమైన సమస్యలు తలెత్తకుండా మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని వైద్యాధికారులకు సూచించారు.ప్రస్తుత వేసవి కాలంలో ఎటువంటి అగ్ని ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అగ్నిమాపక శాఖ అధికారులకు సూచించారు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలోని అన్ని దేవాలయాలలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలవకుండా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టడం జరిగిందన్నారు.శివరాత్రి మహోత్సవాలు సందర్భంగా అన్ని శైవ క్షేత్రాలకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసి భక్తులకు మెరుగైన రవాణా సౌకర్య కల్పించడం జరిగిందన్నారు. గంగమ్మ తల్లి ఆలయ పరిసర ప్రాంతాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుతూ శానిటేషన్ కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా పంచాయతీ అధికారులకు సూచించారు. అనంతపురం గంగమ్మగుడికి ప్రహరీ గోడ నిర్మించేందుకు, మరియు ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణానికి త్వరలో చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈసారి జరిగే గంగమ్మ జాతరలో అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేసి అనంతపురం శ్రీ గంగమ్మ జాతరను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, గంగమ్మ భక్తులు మండిపల్లి అభిమానులు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయం పై రైతులకు అవగహన సద్దస్సుని విజయవంతం చేయండి.

**బిజెపి కిసాన్ మోర్చా ఆర్గానిక్ సెల్ స్టేట్ కన్వీనర్ చింతా శరత్ కుమార్**



అమడగూరు,జన సముద్రం న్యూస్,ఫిబ్రవరి 26:–సత్యసాయి జిల్లా, అమడగూరులో ప్రకృతి వ్యవసాయంపై ఉచిత శిక్షణ శిబిరం నిర్వ హించబడుతోంది.ఈ శిక్షణ కార్యక్రమం శ్రీ చౌడేశ్వరి కళ్యాణ మండపం వద్ద ఫిబ్రవరి 28 వ తేదీన ఉదయం 10 గంటలకు ప్రారంభం కానుంది.ఈ కార్యక్రమానికి పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి,బసంపల్లి టి.నాగరాజు దక్షిణ భారత ప్రకృతి వ్యవసాయ శిక్షణ నిపుణుడు హాజరుకానున్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా ఆర్గానిక్ సెల్ స్టేట్ కన్వీనర్ చింత శరత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం పట్ల రైతులకు అవగాహన కల్పించేందుకు ఈ శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అనుసరించే రైతులు, ఆరోగ్యకరమైన ఆహారాన్ని కోరుకునే ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని పిలుపు నిచ్చారు.రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా ఆరోగ్యకరమైన భవిష్యత్తు దిశగా అడుగులు వేయాలని నిర్వాహకులు కోరారు.ఈ కార్యక్రమంలో యూనివర్సల్ లైవ్ స్కూల్ వ్యవస్థాపకులు విశ్వం మాస్టర్,ఎర్త్ 360 వ్యవస్థాపకులు దినేష్,వాసన్ రాయలసీమ ప్రోగ్రాం ఆఫీసర్ ఉత్తప్పా,నిర్వాహకులు ఇందుకూరు సురేందర్ రెడ్డి, హరీష్ కుమార్,పి.సురేంద్ర, రామకృష్ణ, శ్రీనివాసులు, రాము,లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

# శ్రీ అనంతపురం గంగమ్మ జాతరకు సర్వం సిద్ధం

**మండల ఇన్చార్జ యనమల మదన్మోహన్**





లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 26

లక్కిరెడ్డి పల్లి మండలం అనంతపురం గ్రామంలో కలిసిన అనంతపురం గంగమ్మ తల్లి జాతర మార్చి ఒకటి రెండు తేదీల్లో ఘనంగా జరుగుతున్న కారణంగా జాతరకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని వసతులను కల్పిస్తున్నామని మండల యువ నాయకుడు యనమల మదన్మోహన్ పేర్కొన్నారు ఈరోజు గంగమ్మ దేవాలయం ఆవరణంలో జరిగిన ఉన్నతాధికారుల సమావేశంలో పాల్గొన్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అధికారులు ఉద్దేశించి మాట్లాడుతూ గంగమ్మ భక్తులు కుదురు ప్రాంతాల నుంచి వస్తారని అలాంటి వారికి ఎలాంటి అసౌకర్యాలు కలిగించకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించాడు ఈ కార్యక్రమంలో పాల్గొన్న యనమల మదన్ మోహన్ మాట్లాడుతూ భక్తుల కొంగుబంగారం గంగమ్మ తల్లిని, సర్వ మంగళ కారణమైనటువంటి గంగమ్మ కు పిల్లలు లేనటువంటి పిల్లల కోసం ముడుపులు, ముక్కులు చెల్లిస్తారని గంగమ్మను దర్శించుకోవడానికి వచ్చేటటువంటి భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా మంత్రిగారి ఆదేశాల మేరకు ఇప్పటికే స్కీం బోర్లు దేవళం ఆవరణంలో ఆరు ఉన్నాయని ఇంకా ట్యాంకర్లతో నీటి సౌకర్యాన్ని ఏర్పరుస్తున్నామని తెలియజేశాడు, మరుగుదొడ్ల సౌకర్యం కల్పిస్తున్నామని అలాగే బస్సులు కూడా ఎక్కువ సంఖ్యలో నడుపుతున్నారని, రోడ్ల విస్తరణ జరిగిందని, వచ్చినటువంటి భక్తులను అలరించడానికి సాంస్కృతిక కార్యక్రమాలు అయినటువంటి రేలారే రేలా జబర్దస్త్ చెక్కభజన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలియజేశాడు ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన కార్యనిర్వహణ అధికారి శ్రీనివాసులు, పూజారి గంగరాజు, ఆదిమూలం రామచంద్ర గురుస్వామి వెంకటేశ్వర్లు, కావలి ఆంజనేయులు యనమల విశ్వనాథ్ రౌతు శిరీష, సునీల్, రౌతు శివ శంకర్ తదితరులు పాల్గొన్నారు



## తిమ్మమాంబ అమ్మ వారిని దర్శించుకున్న జనసేన పార్టీ ఉమ్మడి అనంతపురం జిల్లా కార్యనిర్వహణ కమిటీ సభ్యులు లక్ష్మణ కుటాల.

ఎన్ పి కుంట,జన సముద్రం న్యూస్,ఫిబ్రవరి 26:–

ప్రపంచ ప్రఖ్యాతిగాంచి గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో చోటు పొందిన శ్రీ సత్యసాయి జిల్లా కదిరి నియోజకవర్గం ఎన్ పి కుంట మండలం గూటిబైలు గ్రామంలో వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ తిమ్మమాంబ ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా గ్రామ పెద్దల సహకారంతో శ్రీ శ్రీ తిమ్మమాంబ అమ్మవారిని దర్శించుకోవడం జరిగింది.ఆలయ పూజారి,గ్రామ సర్పంచి విష్ణుమూర్తి,ఆలయ కమిటీ సభ్యులు తీర్థప్రసాదాలు అందించి అమ్మవారి ఆశీస్సులతో అంతా మంచి జరగాలని ఆకాంక్షించారు. అనంతరం గ్రామపెద్దలు తిమ్మమాంబ బాలవీరయ్యల చరిత్రను తెలియజేశారు.మహా శివరాత్రి సందర్భంగా జాగరణ కోసం వచ్చే భక్తులకు తిమ్మమాంబ ఆలయ కమిటీ సభ్యులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.ఆయనతో పాటు జనసేన పార్టీ ఐటివింగ్ కోఆర్డినేటర్ పొరకాల రాజేంద్రప్రసాద్,కత్తి అరవింద్,కుమ్మర సోమశేఖర్ తదితరులు అమ్మవారిని దర్శించుకున్నారు.





## బుగ్గమల్లయ్య స్వామి దేవాలయం కి పోటెత్తిన భక్తులు

జనసముద్రంన్యూస్ ఫిబ్రవరి 26, వెల్దుర్తి మండలం.

మహాశివరాత్రి సందర్భంగా పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో కొలువై ఉన్న శ్రీ బుగ్గ మల్లయ్య స్వామి దేవాలయం కి అధిక సంఖ్యలో భక్తులు పోటెత్తారు. ఉదయం నుంచే దేవాలయం కి భక్తులు విచ్చేసి క్యూ లైన్లో నించొని స్వామివారిని దర్శించుకోవడం జరిగింది. ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తాటి ఆకుల చలువపందిళ్ళతో, పూల దండలతో అలంకరించారు. ఈ సందర్భంగా ఆలయ సన్నిధిలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. వెల్దుర్తి ఎస్ఐ సమందర్ వలి తన సిబ్బందితో కలిసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏర్పాట్లు చేశారు.

## భక్తుల పూజలు అందుకొన్న తేరాల సిద్దయ్య స్వామి

జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి 26, వెల్దుర్తి మండలం.



పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని తేరాల గ్రామంలో ప్రసిద్ధి చెందిన సిద్దయ్య స్వామి మహాశివరాత్రి సందర్భంగా భక్తుల పూజలు అందుకొన్నారు. ఈ సందర్భంగా ఆలయం లో స్వామి వారిని అలంకరించారు. ఈ సందర్భంగా ఆలయ సన్నిధిలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. గ్రామ పెద్దలు స్వామి వారి ఏర్పాట్లను పర్యవేక్షించారు.




## అనంతపురంగంగమ్మ జాతరకు భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తాం

**రాయచోటి డియస్పి కృష్ణ మొహన్**

లక్కిరెడ్డిపల్లె జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 26..గంగమ్మ తల్లి జాతర కు భారీ పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయనున్నట్లు రాయచోటి డిఎస్పి కృష్ణమోహన్ పేర్కొన్నారు. బుధవారం స్తానిక గంగమ్మ దేవత ఆలయము వద్ద సిఐ వెంకట కొండారెడ్డి, ఎస్సై రవీంద్రబాబులతో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ 300 మంది సిబ్బందిలో 24 మంది ఎస్సైలు, ఏడు మంది సీఐలు ఈ జాతరలో బందోబస్తులో పాల్గొంటారన్నారు.క్యూలైన్, సాంస్కృతిక కార్యక్రమాలు, పార్కింగ్ లకు ఈ బందోబస్తును విభజించామన్నారు.పోలీసులకు భక్తుల సహకారం అవసరం అన్నారు.చాందిని బండ్లు ఎత్తు 10 అడుగులకు మించకూడదనీ, చాందిని బండ్లకు పోలీసుల అనుమతి తప్పనిసరన్నారు. లక్షలాది మంది భక్తులు ఉంటారు కాబట్టి బాణాసంచా నిషేధించాం అన్నారు.మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు.జాతర ఉత్సవాలకు సీసీ కెమెరాలతో నిఘా పేట్టామన్నారు. జాతరలో కమాండ్ కంట్రోల్ ను ఏర్పాటు చేశామని, డ్రోన్ కెమెరాలతో సైతం పర్యవేక్షిస్తాం అన్నారు. మద్యం దుకాణాలు వెలిస్తే కేసులు నమోదు చేస్తామని, అశ్లీల నృత్య ప్రదర్శిస్తే కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి కృష్ణమోహన్ తో పాటు సిఐ కొండారెడ్డి, ఎస్సై రవీంద్ర బాబు పాల్గొన్నారు



## బెల్ట్ షాప్ పై ఎక్సైంజ్ శాఖ అధికారులు మెరుపు దాడి

జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి . ఫిబ్రవరి.26 ఎమ్మెల్సీ కోడ్ అమల్లో ఉండగా గుడ్లవల్లేరు మండలం వడ్లమన్నాడు గ్రామంలో రాబడిన సమాచారం మేరకు ఒక బెల్టు షాపుపై దాడి చేశారు ఆ వ్యక్తి దగ్గర నుండి 180 ఎంఎల్ ముఖ్య 6 బాటలను స్వాధీనం చేసుకుని నిందితున్ని అరెస్టు చేసి కేసు నమోదు చేసిన ఎక్సైంజ్ ఎస్సై సుస్మిత.



## ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు ఓటు వేసి గెలిపించండి : దుర్గారావు

జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి 26, మాచర్ల.నేడు జరుగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మాచర్ల పట్టణ టీడీపీ అధ్యక్షుడు కొమెర దుర్గారావు ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో దుర్గారావు తోపాటు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే.





జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. ఫిబ్రవరి.26.పరమ శివుడి కృపా కటాక్షలు ప్రజలకు సిద్ధించాలి: గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాముమహాశివరాత్రి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే...ప్రజా శ్రేయస్సును కాంక్షిస్తూ... మహాదేవుని అభిషేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రాము పరమ శివుడి కృపా కటాక్షలు రాష్ట్ర ప్రజలకు సిద్ధించాలని... ప్రజలందరినీ మహాదేవుడు చల్లగా చూడాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆకాక్షించారు. గుడివాడ పట్టణంలో ప్రసిద్ధిగాంచిన బంటుమిల్లి రోడ్డులోని శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానంలో మహాశివరాత్రి పర్వదిన వేడుకల్లో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము బుధవారం ఉదయం పాల్గొన్నారు. ముందుగా పూర్ణకుంభంతో ఎమ్మెల్యే రాముకు వేద పండితులు స్వాగతం పలికారు. స్వామివారి కల్యాణ వస్త్రాలను శిరస్సుపై ఉంచుకొని వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య ఎమ్మెల్యే రాము దేవస్థానంలో ప్రదక్షిణలు నిర్వహించారు. అనంతరం ప్రజల శ్రేయస్సును కాంక్షిస్తూ అభిషేక పూజల్లో ఎమ్మెల్యే రాము పాల్గొన్నారు.స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులకు ఎమ్మెల్యే రాము మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ ప్రసిద్ధిగాంచిన గుడివాడలో ఎంతో వైభవంగా జరుగుతున్న మహాశివరాత్రి వేడుకల్లో పాల్గొనడం సంతోషకరమని హర్షం వ్యక్తం చేశారు. మహాదేవుని కరుణా కటాక్షాలు రాష్ట్ర ప్రజలు మరియు కూటమి ప్రభుత్వంపై ఉండాలని ఎమ్మెల్యే రాము ఆకాంక్షించారు. దేవస్థానం ఈవో కందుల గోపాలరావు, టిడిపి నాయకులు పట్టపు చిన్న, వేద పండితులు, పలువురు కూటమి నాయకులు, ఎమ్మెల్యే రాముతో కలిసి శివరాత్రి వేడుకల్లో పాల్గొన్నారు.



## మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవములు ఘనంగా నిర్వహించారు



దొనకొండ ఫిబ్రవరి 26 జన సముద్రం : మండల కేంద్రంలో అంబేద్కర్ బొమ్మ సర్కిల్లో శ్రీ ఆనంద ఆశ్రమంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవములు ఘనంగా నిర్వహించారు ఉభయ దాతలు మాడిశెట్టి సత్యప్రకాశరావు దంపతులు మాడిశెట్టి వెంకట సురేష్ బాబు దంపతులు కాళ్ళ వెంకట హనుమంతరావు దంపతులు రామిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి దంపతులు కళ్యాణం జరిపించారు ఆశ్రమ ప్రధాన అర్చకులు మణి బాబు శర్మ ఉదయం 5 గంటల నుండి పంచామృత అభిషేకాలు అష్టోత్తర సహస్ర నా మార్చనలు ద్వార పూజ పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవములు ఘనంగా నిర్వహించి మహా నివేదన సమర్పించి సామూహిక హారతులు ఇచ్చారు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు వచ్చిన భక్తులకు భైరవానంద స్వామి అన్నదానం ఏర్పాటు చేశారు ప్రదోషకాలంలో ఏకాదశి రుద్రాభిషేకాలు అ న్నాభిషేకం మహా మంగళ హారతులు జాగరణ నిర్వహిస్తున్నట్లు భైరవానంద స్వామి తెలియజేశారు

## జూలకంటి శ్రీనివాస్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి.

జనసముద్రం న్యూస్ మాచర్ల , ఫిబ్రవరి 26.

తమ్ముడి విజయం కోసం అహెూ రాత్రులు శ్రమించి మాచర్ల చరిత్రలోనే కనీవినీ ఎరుగని ఆఖండ విజయాన్ని సాధించడంలో కీలక పాత్ర పోషించిన ముక్కుసూటి మనిషి, మన ఎంఎల్ఏ సోదరుడు జూలకంటి శ్రీనివాసరెడ్డి కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ మీరు నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము





## శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామిని కుటుంబ సమేతంగా దర్శించిన మాచర్ల ఎమ్మెల్యే.

జనసముద్రం న్యూస్ సత్రశాల ,ఫిబ్రవరి 26.మహాశివరాత్రి సందర్భంగా మాచర్ల నియోజకవర్గంలోని ప్రముఖ శైవక్షేత్రం సత్రశాల శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి వారి దేవాలయానికి కుటుంబ సమేతంగా వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి దర్శిన భాగ్యం వచ్చే భక్తుల కోసం ఏర్పాటు చేసిన మజ్జిగ పంపిణీ మరియు పులిహోర పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు అందించడం జరిగింది.





## కొంకుదురు గ్రామంలో బుడతల మామిడి వద్ద ఘనంగా మహాశివరాత్రి

జనసముద్రంన్యూస్: బిక్కవోలు,ఫిబ్రవరి:26తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం, కొంకుదురు గ్రామంలో తుల్యభాగీనది తీరన వెలసియున్న శ్రీ బాలత్రిపుర సుందరి సమేత త్రిముఖ లింగేశ్వరా స్వామి వారి ఆలయంలో మహాశివరాత్రి ని పురస్కరించుకొని భక్తులు తెల్లవారుజామున రెండుగంటల నుండే స్వామి వారి దర్శనానికి పోటెత్తారు.ఇక్కడ ఆలయం ఎంతో ప్రాముఖ్యత సంతరించుకోవడం తొ సదూర ప్రాంతాలనుండి భక్తులు వేల సంఖ్య లొ విచ్చేసి తుల్యభాగీ నదిలో స్నానం ఆచరించి స్వామివార్లను దర్శించుకోవడం జరిగింది. ఆలయంలో దర్శననికి వచ్చిన వారికీ ఏ విధమైన ఇబ్బందులు లేకుండా ఆలయ కమిటీవారు తగు జాగ్రత్తలు తీసుకోవడం జరిగింది. గ్రామంలోని యువత తదితరులు భక్తులకు,పిల్లలకు ఉచితంగా పాలు మరియు స్వామివారి లడ్డు ప్రసాదాన్ని అందజేశారు.అనంతరం భారీ అన్నసమారాధన లొ పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని తరించారు.









## కేదారేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా శివరాత్రి వేడుకలు


జనసముద్రంన్యూస్: బిక్కవోలు,ఫిబ్రవరి:26 తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం బిక్కవోలు గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా ఏడాదికి ఒక్కసారి మాత్రమే దర్శనంలభించే అతి ప్రాచీనమైన కేదారేశ్వర స్వామి ఆలయంలో ఉన్న మహాదేవుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఏడాదిలో శివరాత్రి రోజునే ఆలయం తెరవడంతో భక్తులు పెద్దఎత్తున పాల్గొని స్వామివారిని దర్శించుకుని ఆలయంలో అభిషేకాలు నిర్వహిస్తుఉంటారు.తమ మనుసులో ఉన్న కోరికలను ఆ పరమేశ్వరుడికి తెలిపి మొక్కులు చెల్లించుకుంటారు.తూర్పు చాళుక్యుల కాలంలో బిక్కవోలు గోలింగేశ్వర స్వామి ఆలయానికి నలుదిక్కుల నాలుగు శివాలయాలు నిర్మించారు.వాటిలో ఒకటైన దేవాలయంలో కేదారేశ్వరుడు కొలువై ఉన్నాడు.అప్పుడు జరిగిన యుద్ధాలలో ఈ ఆలయంలోని శివలింగం ధ్వంసం కావడంతో ఆలయం మూత పడింది.ప్రస్తుతం ఆలయం పురావస్తు శాఖ అధీనంలో ఉంది. భక్తుల కోరిక మేరకు ఈ ఆలయాన్ని సంవత్సరానికి ఒక రోజు మాత్రమే తిరిగి తెరుస్తున్నారు.అది కూడా మహాశివరాత్రి పర్వదినాన్నే తెరిచి భక్తులకు స్వామి వారి దర్శనం కల్పిస్తున్నారు.



## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

రామాపురం, జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 26:-

రామాపురం మండలం, కర్ణపువాండ్లపల్లెలో కర్ణపు రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో బుధవారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండి పల్లి రాంప్రసాద్ రెడ్డి పాల్గొని అన్నదానం చేశారు. మహా శివరాత్రి సందర్భంగా కర్ణపు వాండ్లపల్లె శివాలయం నందు భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పలువు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## శివయ్య సన్నిధి లో మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి

### - అందరికి మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ ఎమ్మెల్యే గడికోట

రామాపురం జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 26

రామాపురం మండలం హసన్నాపురం గ్రామం, శివాలయం టెంపుల్ ను మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి సందర్శించినారు. వారికి ఆలయ అధికారులు, ఆలయ చేర్మెన్ వారు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అనంతరంమాజీ ఎమ్మెల్యేకు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. మాజీ ఎమ్మెల్యే కు ఆలయ అధికారులు దుష్యలవాలతో సత్కారచి తీర్ధ ప్రసాదలు అందజేశారు. వారితో మాజీ ఎంపీపీ గడికోట ప్రభాకర్ రెడ్డి, పప్పిరెడ్డి మహేశ్వర్ రెడ్డి,చలామరెడ్డి, నాగేంద్ర రెడ్డి, అమర్నాథ్ రెడ్డి






## రాతి దూలం పోటీలలో గెలిచిన వారికి బహుమతి అందజేసిన పేమ్మక చెన్నకేశవరెడ్డి

జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 26 ( పామిడి )

పామిడి మండలం వంకరాజు కాలవ పంచాయతి నెమలపల్లి గ్రామం శ్రీ ఎర్రితాత పక్కిరప్ప స్వామి రదోత్సవం సందర్భంగా రాతి దూలం పోటీలు నిర్వహించడం జరిగింది పోటీలో గెలిచిన వారికి కత్రిమల చెన్నకేశవరెడ్డి,నాగూర్ ఈశ్వర్ రెడ్డి చేతుల మీదుగా పదివేల రూపాయలు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమం వైయస్సార్సీపి పామిడి టౌన్ ప్రెసిడెంట్, నాగూర్ ఈశ్వర్ రెడ్డి , వైఎస్ఆర్సిపి జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి పామిడి సూరి, శివ యాదవ్, రామచంద్ర, మండల సుధాకర, గొర్ల సుంకన్న, సర్పంచ్ నరసింహ, బోర్ల పుల్లయ్య, రాజు, నాగేంద్ర, కాసిం, శీన, నాగేష్ యాదవ్, వైయస్సార్ సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు హాజరయ్యారు.



## శివరాత్రి పర్వదినాన ప్రత్యేక అలంకరణతో భక్తులకు శ్రీ దత్త భోగేశ్వరుడి దర్శనం

జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 26 ( పామిడి )

పెన్నా నది ఒడ్డున వెలసిన ప్రసిద్ధి గాంచిన పురాతన పామిడి భోగేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక ప్రాతఃకాలఅభిషేకాలు అర్చనలు జరిగాయి.ఎక్కవార రుద్రాభిషేకం చేశారు. మరియు ప్రత్యేక అలంకరణ చేశారు నవవిధ హరతులు ఇచ్చారు. భక్తులసమక్షంలో పూజలు చూసి ఆనంద పరవషులయ్యారు. అనంతరం తీర్థ ప్రసాదాలు అందించారు. మధ్యాహ్నం ఏకాదశ వార రుద్రాభిషేప్రత్యేక అలంకరణ భక్తులకు దర్శనం కల్పించారు.నెల రోజులపాటు భజన చేసిన కళాకారులను ఈఓ క్రిష్టయ్య, అర్చకులు, నారాయణ మూర్తి, వెంకటరాముడు సన్మానించారు స్వామి వారికి అర్చనలు చేసినవారిలో యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్మాజీ సభ్యుడు వెంకటరామిరెడ్డి, ఎంపీడీఓ తెజోష్ణ, కలెక్టర్ సి సి హరి ఉన్నారు.



## శివాలయంలో పూజా కార్యక్రమం లో పాల్గొన్న టీడీపీ నాయకులు

జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి 26, మాచర్ల. మహా శివరాత్రి సందర్భంగా బుధవారం మాచర్ల పట్టణ%శీ% లోని రింగ్ రోడ్డు సెంటర్ లో సాగర్ రోడ్ 22 వార్డు నందు ఉన్న శివాలయం లో టిడిపి యువ నాయకులు జూలకంటి అక్కి రెడ్డి మాచర్ల పట్టణ టీడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు,మద్దిగపు వెంకట రామిరెడ్డి,కొమెర అంతరములు, కొమెర శివ, ఓర్సు క్రాంతి ,లాలా కృష్ణ,ఉప్పుతొళ్ళ దుర్గారావు,బత్తుల కుమార్ ,కొమెర శ్రీను, చల్లా హరి, తిరుమల కొండ జమలయ్య ,దేరంగుల దాసరయ్య ,బత్తుల కోటి,బత్తుల దుర్గారావు, వేముల బాలస్వామిపూజా కార్యక్రమాలు జరిపించి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.







### శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన పాట్టోల శ్యామ్ గౌడ్ దంపతులు

### శివాలయం ధూప దీప నైవేద్యానికి విరాళం అందజేసిన పాట్టోల శ్యామ్ గౌడ్

యాదాద్రి భువనగిరి జిల్లా (ఫిబ్రవరి.26) జనసముద్రం న్యూస్ బీబీనగర్:–మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని బీబీనగర్ మండలం రాఘవాపురం గ్రామంలోని శివాలయంలో సతీసమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించి,ఆలయానికి దూపదీప నైవేద్యం ఖర్చుల నిమిత్తం సంవత్సరానికి గాను రూ.25000/–చెక్కును దేవాలయ కమిటీకి అందజేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పాట్టోల శ్యామ్ గౌడ్.ఈ కార్యక్రమంలో రాఘవపురం మాజీ ఎంపీటీసీ బండారు ఆగమయ్య గౌడ్,నాయకులు గుంటిమీది అశోక్,కాసుల ఆంజనేయులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎక్స్ ఎమ్మెల్యే గారు నో పాలిట్రిక్స్, ప్లీజ్

### - సున్నములో సూక్ష్యాన్ని ఎతకొద్దంటున్నా జనసేన నాయకుడు..

### "ఉత్తరాది శివకుమార్"



అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ ఫిబ్రవరి 27 జనసముద్రం న్యూస్అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలో 26 వతెదిన.. గుండల కొన దుర్ఘటనను దయచేసి రాజకీయాలకు అపాదించ్ వద్దని మాజీ ఎమ్మెల్యే కోరముట్ల శ్రీనివాసులు గారికి జనసేన పార్టీ సినియర్ నాయకుడు ఉత్తరాది శివకుమార్ హితవు పలికారు. అసెంబ్లీలో డిప్యూటీ సిఎం, అటవీ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ దుర్ఘటన జరిగిన తీరును స్థానిక అధికారులు పంపిన నివేదిక మేరకు మాట్లాడుతూ, గుండాలకొనఅటవీ మార్గంలో కి అధికారులు అనుమతించకపోవటంతో మరొమార్గం ద్వారా వెళ్ళడానికి ప్రయత్నించి ఏనుగుల బారిన పడిన క్రమాన్ని వివరించే సందర్భంలో డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ రైల్వకోడూరు అధికారులు ఇచ్చిన నివేదికల ప్రకారం ఎక్సగ్రేషియా మొదలగు విషయాలు మాట్లాడ్డం జరిగింది. దీన్ని అడ్డం పెట్టుకుని రాజకీయాలు చేయాలనుకోవడం మాజీ ఎమ్మెల్యే గారి విజ్ఞతకే వదిలేస్తున్నాం.



### అన్నదానం గొప్ప పుణ్య కార్యం

### రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

రామాపురం, జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 26:–

అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్ప పుణ్య కార్యక్రమని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.బుధవారం మహాశివరాత్రి సందర్భంగా రామాపురం మండలం, కల్పనాయుని చెరువు గ్రామంలో వెలసిన శివాలయం నందు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో మంత్రి మడ్డిపల్లి రాంప్రసాద్ రెడ్డి పాల్గొని అన్నదానం చేశారు.ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... మహాశివరాత్రి సందర్భంగా శివాలయం నందు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.అన్నదానం గొప్ప పుణ్య కార్యమనిప్రతి ఒక్కరు భక్తి భావం అలవర్చుకొని సమజానికి ఉపయోగపడే మంచి పనులు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాల అభివృద్ధె లక్ష్యముగా సానీక్ష ఫౌండేషన్

జనసముద్రం న్యూస్ చిన్న శంకరంపెట మండలం పిబ్రవరి 26 మెదక్ జిల్లా

సానిక్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో మన ఊరు మన బాధ్యత అనే నినాదం తొ గ్రామీణ యువతి, యువకులకు చదువుకు సంబందించిన ఆర్థిక సహాయం , పేద ప్రజలకు గోదానం, రక్త దానం, పర్యావరణ పరిరక్షణ, గ్రామీణ పిల్లలకు రెండు సెంటర్ లలో ప్రతి రోజు ఉచితంగా ట్యూషన్ ప్రభుత్వ కళాశాలలు, పాఠశాలలో అవగాహనా సదస్సులు ఇలా అనేక కార్యక్రమాలు వివిధ సంస్థలతో కల్సి చేస్తున్నందుకు హైదరాబాద్ కు చెందిన %ఎ2ఎ% చాణక్య సంస్థ వారి ఆధ్వర్యంలో తాజ్ మహల్ హొటల్ లొ జరిగిన సన్మాన కార్యక్రమం లొ వెంకటరామన్ కృష్ణా మూర్తి రత్నాకర్ బ్యాంకు తెలంగాణ %డ% ఆంధ్రప్రదేశ్ హెడ్, గీటేష్ కాటె %ఎ2ఎ% వ్యవస్థాపకులు మరియు డా. పూనమ్ నోముల్వార్ ప్రెసిడెంట్ చేతుల మీదుగా సన్మానం మరియు సేవ పురస్కారం అందజేయడం జరిగింది..

## చింతలపూడి మండలం తల్లారపల్లి గ్రామాల నాటు సారాయి పై ఎక్సేంజ్ సిబ్బంది దాడులు





జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా చింతలపూడి ఫిబ్రవరి 26

ఏలూరు జిల్లా, ఏ .ఆవులయ్య వారి ఆదేశాలు ప్రకారం నవోదయం 2.0 కార్యక్రమం లో భాగంగా చింతలపూడి ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ పరిది లో గల చింతలపూడి మండలం తలార్లపల్లి గ్రామములో నాటు సారాయి స్థావరాలు పై దాడులు నిర్వహించగా తలార్లపల్లి గ్రామములో దేశావతు వేణు కు సంబంధించిన ప్లాస్టిక్ డ్రమ్ లో నిల్వ ఉంచిన (800) లీటర్లు పులిసిన బెల్లపు ఊటను ధ్వంసం చేసి , అతని పై పరారీ కేసు నమోదు చేయడమైనది!అలాగే ఎమ్మెల్సీ ఎలక్షన్స్ సందర్భముగా మరియు డ్రై డే సందర్భముగా చింతలపూడ మండలం రాఘవపురం గ్రామము లో పెంకే విజయ్ కుమార్ వద్ద నుండి (3) నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ (నుపిల్ ) 180 యంల్ పరిమాణము గల మద్యం సీసాలు స్వాధీన పరచుకొని అతని పై కేసు నమోదు చేయడమైనదిఈ దాడులలో స్థానిక చింతలపూడి ఎక్సైజ్ ఎస్.ఐ.లు ఆర్.వి.ఎల్.నరసింహా రావు, అబ్దుల్ ఖలీల్ మరియు సిబ్బంది పాల్గొన్నారు అని ఎక్సైజ్ సి.ఐ. పి.అశోక్ తెలిపినారు



### ఆలపాటి రాజేంద్రప్రసాద్ ని గెలిపించండి : ఎస్. కుమార్

జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి 26.

కృష్ణ, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉమ్మడి కూటమి అభ్యర్థి ,మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ని అఖండ మెజార్టీతో గెలిపించేందుకు సంసిద్ధం కావాలని పల్నాడు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మరియు ఎస్సీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ సాతులూరి కుమార్ ఎస్సీ సామాజిక వర్గంలోని పట్టభద్రులకు పిలుపునిచ్చారు. ఆలపాటి పై ఒకటో నెంబర్ గుర్తు వేసి ఆయనను గెలిపించాలని ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పలనాడు జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలోని ఎమ్మెల్సీ ప్రచారంలో డైరెక్టర్ కుమార్ ముందుకు సాగుతూ పట్టభద్రులను సమాయత్వం చేస్తున్నారు.



### మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే జారె దంపతులు

జనసముద్రం న్యూస్. అశ్వరావుపేట మండలం మామిళ్ళవారిగూడెం గ్రామంలో కొలువై ఉన్న దుర్గామల్లేశ్వరస్వామి 70 వ వార్షికోత్సవ వైభవం నిర్వహించారు. ఈ సందర్భంగా బుధవారం ఎమ్మెల్యే జారే ఆదినారాయణ దంపతులు స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు. అభిషేకాలు చేశారు. స్వామివారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో. ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. ఈ. కార్యక్రమంలో నియోజకవర్గ సీనియర్ నాయకులు జూపల్లి రమేష్. జూపల్లి ప్రమోద్. అల్లాడి వెంకట రామారావు. నంద్రు రమేష్. అధికార పార్టీ నాయకులు ఆలయ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.




### మహాశివరాత్రి పర్వదినాన వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఖర్జూర పండ్లు మజ్జిగ పంపిణీ.

### ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి

వాసవి క్లబ్ బోనగిరి వారి ఆధ్వర్యంలో మహాశివరాత్రి పర్వదిన పండుగ సందర్భంగా 15 దేవాలయాలలో ఖర్జూర ప్రసాదం పంపిణీ చేయడం జరిగింది మరియు మజ్జిగ పంపిణీ కార్యక్రమం కూడా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో వాసవి క్లబ్ భువనగిరి అధ్యక్షులు బిజ్జాల మహేష్ కుమార్ ప్రధాన కార్యదర్శి బచ్చు రమేష్ కోశాధికారి జంగాల హనుమంతరావు ప్రోగ్రాం చైర్మన్ పాలకుర్తి వేణుమాధవ్, మాజీ అధ్యక్షులు మంచాల రిషికేష్, మరియు కుక్కటపు వెంకటేశ్వర్లు, సోమచంద్రగుప్తా ఇట్టి కార్యక్రమంలో భువనగిరి శాసనసభ్యులు శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ పచ్చలకట్ట సోమేశ్వర ఆలయం చైర్మన్ కొల్లూరు రాజు, నాగరాజు పంతులు గ్రంథాలయ చైర్మన్ ఆవేస్ చిస్త ,మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, పిట్టల బాలరాజ్ గ్యాస్ చిన్న కాలియా నాగరాజ్ , పుర ప్రముఖులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### మహాశివరాత్రి సందర్భంగా భ్రమరాంబిక మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కృష్ణా



జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి మహా శివరాత్రి శుభసందర్భంగా బుధవారం నాడు బాలా నగర్ డివిజన్ సాయి నగర్ లో శ్రీ బ్రహ్మరాంబ సమేత శ్రీ మల్లికార్జున స్వామీ వారి దేవస్థానంలో బ్రహ్మోత్సవాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన కూకట్ పల్లి ఎం ఎల్ ఏ మాధవరం కృష్ణారావు గారు మరియు స్థానిక బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ శ్రీ ఆవుల రవీందర్ రెడ్డి అనంతరం ఫిరోజ్ గూడ లోని శ్రీ శివ గణేష్ దేవాలయం కార్పొరేటర్ కుటుంబ మేతంగా ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు ఈ కార్యక్ర మంలో ఆలయ కమిటీ అధ్యక్షులు పి.ఎస్. ఎన్. మూర్తి,ప్రధాన కార్యదర్శి టి.సి.ప్రసాద్ సాయి నగర్ అసోసి యేషన్ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, తోపాటు నాయకులు వరకాతం యాదగిరి రెడ్డి,జల్దేవర్ చంద్రపాల్, ఎల్ ఎస్ రావు ,వినాయక నగర్ అసోసియేషన్ అధ్యక్షులు సిద్దిరాములు గుప్తా,దేవులపల్లి కృష్ణమూర్తి,మహేందర్ రెడ్డి ఫెరోజ్గూడ శివ గణేష్ దేవాలయం సభ్యులు సురేందర్ రెడ్డి,వాణి సొసైటీ అధ్యక్షులు సంతోష్ మరియు భక్తులు పాల్గొనడం జరిగింది .

### మహాశివరాత్రి సందర్భంగా కూకట్పల్లి ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేసిన బండి రమేష్

జన సముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి 26.2.25



మహా శివరాత్రి పండుగ సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం లోని కూకట్ పల్లి, మూసాపేట్, భరత్ నగర్, ఐ డి ఎల్ చెరువు రోడ్ లోని పాత గుడి, హౌసింగ్ బోర్డ్ రోడ్ నె%శీ. 3 6 పలు శివాలయాలను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసారు.శివలింగానికి పాలు, తేనె మరియు నీరు వంటి పవిత్రమైన నైవేద్యాలతో రుద్ర అభిషేకం చేసారు.ఈ విధంగా బండి రమేష్ మాట్లాడుతూ ప్రజలకు మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలియజేస్తూ బుధ వారం నాడు భక్తులు కఠినమైన ఉపవాసాన్ని పాటించి , పండ్లు, పాలు మరియు నీరు మాత్రమే తీసుకొని "ఓం నమః శివాయ" వంటి మంత్రాలను పఠిస్తు .రాత్రంతా మేల్కొని జాగరణ తో భజనలలో పాల్గొంటారని ప్రజలు అందరు సుఖ సంతోషాలతో ఉండాలని మహాదేవునికి ప్రార్థించానని తెలిపారు .ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు తూము వేణు, పి. నాగిరెడ్డి, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, సబ్సిడీ భాస్కర్, తూము కొండల్, ఎండీ నయీమ్, మైసయ్య,వెంకటేష్ యాదవ్, అశోక్, మేకల రమేష్, శివ చౌదరి, రమణ, శ్రీహరి పటేల్, శశిపాల్ సింగ్, నరేష్ , మైసయ్య యాదవ్, సంధ్య ,కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.



### శ్రీ ఉమామహేశ్వర,వేణుగోపాల స్వామిని దర్శించుకున్న పాట్టోల శ్యామ్ గౌడ్ దంపతులు

యాదాద్రి భువనగిరి జిల్లా (ఫిబ్రవరి.26) జనసముద్రం న్యూస్ బీబీనగర్:–మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని బీబీనగర్ మండలం మహదేవపురం గ్రామంలోని అక్కన్న-మాదన్న దేవాలయంలో శ్రీ ఉమామహేశ్వర,వేణుగోపాల స్వామివారిని సతీసమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోల నవనీత శ్యామ్ గౌడ్ దంపతులు.వారితోపాటు ఆలయ చైర్మన్ కవాడపు శివారెడ్డి,ధర్మకర్తలు దండెం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కృషి ఐటిఐ క్యాంపస్ నందు సాయి కృప కాలేజ్ లో

## శివరాత్రి పండుగకు ద్వాదశ జ్యోతిర్లింగాల దర్శనం







జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి కృషి ఐటిఐ క్యాంపస్ నందు శ్రీ సాయి కృప డిగ్రీ అండ్ పీజీ కళాశాల దగ్గర భువనగిరి బంజారాహిల్స్ లో ద్వాదశ జ్యోతిర్లింగాలు ప్రదర్శనను ప్రజాపిత బ్రహ్మకుమారీస్ వారు ఏర్పాటు చేశారు. బ్రహ్మకుమారిస్ ఇన్చార్జి బి కే చంద్రావతి మాట్లాడుతూద్వాదశజ్యోతిర్లింగస్మరణంసౌరాష్ట్రే సోమనాథం చ శ్రీశైలే మల్లికార్జునం ?ఉజ్జయిన్యాం మహాకాళం ఓంకారమమలేశ్వరం ?1?పరల్యాం వైద్యనాథం చ డాకిన్యాం భీమశంకరం ?సేతుబంధే తు రామేశం నాగేశం దారుకావనే ?2?వారాణస్యాం తు విశ్వేశం త్ర్యంబకం గౌతమీతటే ?హిమాలయే తు కేదారం ఘుశ్మేశం చ శివాలయే ?3?ఏతాని జ్యోతిర్లింగాని సాయం ప్రాతః పఠేన్నరః ?సప్తజన్మకృతం పాపం స్మరణేన వినశ్యతి ?4?ఇతి ద్వాదశజ్యోతిర్లింగస్మరణం సంపూర్ణం అని అంటూ భారతదేశంలోని 12 జ్యోతిర్లింగాలు ఈ రాష్ట్రాల్లో ఉన్నాయి: మొదటిది గుజరాత్‌లోని సోమనాథ్ జ్యోతిర్లింగంరెండవది ఆంధ్ర ప్రదేశ్‌లోని మల్లికార్జున జ్యోతిర్లింగంమూడవది మధ్యప్రదేశ్‌లోని మహాకాళేశ్వరం జ్యోతిర్లింగంనాలు గవది మధ్యప్రదేశ్‌లోనీ ఓంకారేశ్వర్ జ్యోతిర్లింగం (మధ్యప్రదేశ్ లో రెండు జ్యోతిర్లింగాలు ఉన్నాయి.)ఐదవది ఉత్తరాఖండ్‌లోని కేదార్‌నాథ్ జ్యోతిర్లింగంఆరవది మహారాష్ట్రలోని భీమశంకర్ జ్యోతిర్లింగం ఏడవది మహారాష్ట్రలోని త్రయంబకేశ్వర్ జ్యోతిర్లింగం ఎనిమిదవది మహారాష్ట్రలోని ఘృష్ణేశ్వర్ జ్యోతిర్లింగం (మహారాష్ట్రలో మూడు జ్యోతిర్లింగాలు ఉన్నాయి) తొమ్మిదవది ఉత్తరప్రదేశ్‌లోని విశ్వనాథ్ జ్యోతిర్లింగంపదవది జార?ండ్‌లో వైద్యనాథ్ జ్యోతిర్లింగంపద కొండవది గుజరాత్ లోని నాగేశ్వర జ్యోతిర్లింగం పన్నెడవది తమిళనాడులో రామేశ్వరం జ్యోతిర్లింగం అని అన్నారు. ఈ మహాశివరాత్రి పర్వదినం రోజున ఇలాంటి కార్యక్రమాలను ప్రదర్శించినందుకు భక్తులు ఆనందాన్ని వ్యక్తం చేసినారు. భారతదేశం మొత్తం తిరిగి చూడలేని వారికి మొత్తం 12 జ్యోతిర్లింగాలు ఒకే చోటికి తీసుకువచ్చి మహాశివరాత్రి పర్వదినాన మాకు దర్శన భాగ్యం ఇచ్చినందుకు ప్రజలు ధన్యవాదాలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమమునకు బి కే చంద్ర, బికె రామేశ్వర్ , బికె లావణ్య బికె బ్రహ్మాచారి డీకే అరుణ , బికె శివాని , బి కే ప్రేమలత బి కే జహంగీర్ తోపాటు కృషి ఐటిఐ, శ్రీ వాగ్దేవి జూనియర్ మరియు ఒకేషనల్ , శ్రీ సాయి కృప డిగ్రీ అండ్ పీజీ కళాశాల చైర్మన్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ హాజరై ద్వాదశ జ్యోతిర్లింగాలను దర్శించుకున్నారు.

# వేలాల ఆలయాన్ని సందర్శించిన రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ (ఐపీఎస్)

: జన సముద్రం న్యూస్ జైపూర్ ఫిబ్రవరి 26: మహాశివరాత్రి పురస్కరించుకొని వేలాల మల్లికార్జున స్వామి ఆలయాన్ని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ (ఐపీఎస్) మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ (ఐపీఎస్) తో కలిసి బుధవారం రోజున సందర్శించారు, రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ (ఐపీఎస్) మాట్లాడుతూ మహాశివరాత్రిని పురస్కరించుకొని వేలాల జాతరలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో పూర్తిస్థాయి ఏర్పాట్లు చేయడం జరిగిందని , వేలాల గుట్టపై జరిగే జాతరకు వచ్చిన భక్తులు వంట వండుకోవడానికి వెలిగించిన కట్టెల పొయ్యిలు వంట అయినా తర్వాత ఆర్పి వేయాలని, బోనాలు వండి దీపాలు పెట్టడం జరుగుతుందని చుట్టూ అటవీ ప్రాంతం ఎండిన గడ్డి ఆకులు ఉన్నాయి, కావున అనుకోని ప్రమాదం జరిగే అవకాశం ఉందని కా వున జాగారం ఉండేవారు తప్పకుండా తెలివితో ఉండి దీపాలను గమనిస్తూ ఉండాలని, ఈ విషయంలో ప్రజలు కూడా సహకరించాలని, ఆలయంలో దర్శనం కోసం వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా భారీ కేడ్లు ఏర్పాటు చేసి వరుస పద్ధతిలో అనుమతించడం జరుగుతుందని దర్శనం కు వచ్చి వెళ్లే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని, ప్రజలు, భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దేవుని శీఘ్ర దర్శనం జరిగిందని ఒక మంచి అనుభూతితో ఆనందంగా వెళ్లేలాగా చూడాలి అని అధికారులకు సూచించారు, వాహన రాకపోకలకు ఇబ్బందులేకుండా పార్కింగ్ నిర్వహించడం జరుగుతుందని తిరిగి వెళ్లి వాహనదారులుకు ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురుకాకుండా చూడాలని బందోబస్తులో ఉన్న అధికారులకు సూచించారు, వారి వెంట అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి రాజు, స్పెషల్ బ్రాంచ్



ఏసిపి రాఘవేంద్రరావు, జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు, ఏ ఆర్ ఏ సి పి ప్రతాప్, శ్రీరాంపూర్ సీఐ వేణు చందర్, ఆర్ ఐ సంపత్, జైపూర్ ఎస్సై శ్రీధర్ పాల్గొన్నారు

# శివ నామ స్మరణతో మర్మోగిన మహేశ్వరం శివగంగ

**భక్తులతో కిటకిటలాడిన రాజారాజేశ్వరాలయం**

**ప్రత్యేక పూజలు చేసిన చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి**

**మహేశ్వరం మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డి**





జనసముద్రం న్యూస్ మహేశ్వరం ప్రతినిధి : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలోని చారిత్రకంగా ప్రసిద్ధి కెక్కిన శ్రీ శివగంగ రాజరాజేశ్వరస్వామి ఆలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా శివనామ స్మరణతో మారు మ్రోగింది. ఉదయం నుండే ఆలయ ప్రాంగణం భక్తుల రాకతో కిక్కరిసి పోయింది. మధ్యాహ్నం నుండి ఉపావాన దీక్షలు విరమించి భక్తులు పెద్ద ఎత్తున తరలి రావడంతో మహేశ్వరం రాజరాజేశ్వరస్వామి ఆలయంతో సహ వరిసర ప్రాంతాలు జననందోహంతో కిటకిట లాడింది.. దర్శనం కోసం భక్తులు గంటల తరబడి క్యూలైన్లలో నీరిక్షించారు.వేనవితాపం దృష్ట్యా ఆలయ కమిటీ వారు చలువ పందిర్లు, మంచినీటి సౌకర్యం కల్పించారు. విఐపిలు, రాజకీయసాయకులు దాతలు ఇతర ప్రముఖులు అధికారులు వచ్చి అభిషేకాలు చేసిన సమయంలో దైవదర్శనం క్యూలైన్లలో వేచి ఉన్న సామాన్య భక్తులకు గంటల తరబడి దర్శనాలు నిలిపి వేయడంతో అసహనానికి గురయ్యారు, పెద్ద ఎత్తున వాలంటీర్లు పోలీసులు సేవలందించినా భక్తులు ఆగ్రహానికి గురికాక తప్పలేదు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలోని చారిత్రక శివగంగ రాజరాజేశ్వరాలయంతో పాటు సంఘమేశ్వరాలయం, తుక్కుగూడ మున్సిపాలిటీలోని రావిరాల ఓం కారేశ్వరాస్వామి ఆలయం, కెసి తాండ గ్రామపంచాయతీ కొత్వాల్ చెరువు కట్టపై కొలువుదీరిన 40 అడుగుల వరమశివుని విగ్రహాన్ని భక్తులు దర్శించుకొని మొక్కలు తీర్చుకున్నారు. అలాగే గట్టుపల్లి వీరాజనేయస్వామి ఆలయంలో జరిగిన జాతర సందర్భంగా భక్తులు రాజకీయ ప్రముఖులు పాల్గొన్నారు.ఘట్టువల్లి వీరాంజనేయస్వామి ఆలయంలో జరిగిన జాతర సందర్భంగా భక్తులు రాజు జయ ప్రముఖులున్నారు.ప్రముఖుల ప్రత్యేక పూజలుమహేశ్వరం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా బుధవారం శ్రీ శివగంగ రాజరాజేశ్వరస్వామి ఆలయంలో చేవెళ్ల పార్లమెంటు సభ్యుడు కొండావిశ్వేశ్వర్రెడ్డి, మహేశ్వరం ఎమ్మెల్యే మాజీ మంత్రి పి.నబితా ఇంద్రారెడ్డి, తనయుడు కౌశిక్ రెడ్డి, జిల్లా ఒకటవ అదనపు న్యాయమూర్తి పట్టాబిరామరావు, తొమ్మిదవ అదనపు న్యాయమూర్తి హరీష, మహేశ్వరం కోర్టు న్యాయమూర్తి మల్లాది అపర్ణ, మహేశ్వరం మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ, ఎవిఎన్రెడ్డి, బిజెపి నాయకులు బొక్క నర్సింహ్మారెడ్డి, అందెల శ్రీరాములుయాదవ్, దర్శన్ రెడ్డి టి.యాదిష్ పోతర్ల సుదర్శన్ యాదవ్ లు రాజరాజేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. ప్రత్యేక పూజల్లో పాల్గొన్నా ప్రముఖులకు ఆలయ కమిటీ చైర్మన్ అల్లె కుమార్, కార్యనిర్వహణాధికారులు ఎల్, మురళీకృష్ణ ప్రధాన అర్చకులు అలంపల్లి. వీరేశవంతులు వేద పండితులు పూర్ణకుంభంతో స్వాతగం పలికారు. గురువారం 27న ఉదయం రాజారాజే శ్వరస్వామి తో షోదశ మూర్తులకు రుద్రాభిషేకాలు, అమ్మవారికి కుంకుమార్చన రాత్రి రాజరాజేశ్వర స్వామి అమ్మవారి కళ్యాణోత్సవం సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తునందున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆలయ కమిటీ చైరన్ తెలిపారు.

# రిటైర్ వంటమాస్టర్ కి శాలువా పూలమాలతో ఘన సన్మానం





జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 26 హుజూర్నగర్ నియోజకవర్గం సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ శ్రీనగర్ కాలనీ కాలనీకి చెందిన పొద్దుటూరిముత్యాల దాస్ కోటిరత్నము రిటైర్ ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో శాల్వా పూలమాలతో ఘనంగాసన్మానం జరిగినది ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం పెన్షనర్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రావెళ్ల సీతారామయ్య మాట్లాడుతూ మార్చి మాసం వరకు వేతన జీవుల విశ్రాంతి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేసినారు ఒకవేళ అలా జరగకపోతే అమరనిరాహార దీక్ష చేయడానికి ఉద్యోగులంతా ముందుంటారని హుజూర్నగర్ పెన్షనర్ల కార్యాలయంలో మాట్లాడినారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు పొద్దుటూరి ముత్యాల దాస్ కోటి రత్నము వెంకటగిరి శ్రీలత ఏడుకొండలు ప్రత్యూష జె నరసింహారావు వెంకటరమణ టీ కొండయ్య మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు



## శివరాత్రి పర్వదినాన ప్రత్యేక పూజలతో శివపార్వతుల కళ్యాణం లో పాల్గొన్న మాజీ ఉపసర్పంచ్ ర్యాకల సంతోషి శ్రీనివాస్

జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి

యాదాద్రి జిల్లా భువనగిరి మండలంలోని తాజ్ పూర్ గ్రామంలో గల శ్రీ శ్రీ శ్రీ త్రిలింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు ఆలయ కమిటీ చైర్మన్ డాక్టర్ ర్యాకల శ్రీనివాస్, సంతోష ఆధ్వర్యంలో శివపార్వతుల కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## పచ్చల కట్ట సోమేశ్వరంలో శివపార్వతుల కళ్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

## ఎమ్మెల్యే ఘనంగా సన్మానించిన చైర్మన్. కొల్లూరు రాజు

జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి ు

శ్రీ పచ్చల కట్ట సోమేశ్వర స్వామి శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆలయ కమిటీ చైర్మన్ కొల్లూరి రాజు ఆహ్వానానికి విచ్చేసి స్వామివారి కల్యాణంలో పాల్గొన్న ముఖ్య అతిథి గాభువనగిరి శాసనసభ్యులు శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖా బాబు రావు గ్రంథాలయ చైర్మన్ ఎండి అవేస్ చిస్తి మాజీ మున్సిపల్ చైర్మన్లు బర్రె జాంగిర్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తాడూరి నరసింహ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజ్ గుర్రాల శ్రీనివాస్ ఆలయ కమిటీ డైరెక్టర్లు సోమ రవీందర్ రెడ్డి కాల్య స్వాతి నరాల జంగయ్య బచ్చు రాజు నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## పిఎస్సి ఫౌండేషన్ ఆధ్వర్యంలో భీష్మ క్రికెట్ క్లబ్ క్రీడాకాలకు స్పోర్ట్స్ టి షర్టు పంపిణీ చేసిన పచ్చల జగన్

జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి భువనగిరి పట్టణంలోని స్థానిక 20వ వార్డు మాజీ కౌన్సిలర్ హేమలతపి ఎస్ సి ఫౌండేషన్ చైర్మన్ పచ్చల జగన్ మోహన్ భీష్మ క్రికెట్ క్లబ్ సభ్యులకు మరియు అభిమానులకు స్పోర్ట్స్ క్రికెట్ టీషర్ట్స్ అందించడం జరిగినది ఈ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత క్రీడా రంగంలో ఎంతో నైపుణ్యంతో క్రీడలు యువకులు వారికి పెద్ద ఎత్తున ప్రోత్సహించాలని అన్నారు. యువతను ప్రోత్సహిస్తే క్రీడారంగంలో ముందుకెళ్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వినోద్, ప్రవీణ్ ఫారుక్ సురేష్, భీమయ్య , రామాంజనేయులు, జాంగిర్ నరేష్ సురేష్ మహేష్ రాజు శంకర్ ఈశ్వర్ పవన్, కరీం మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.



## గాడిబాయి శివాలయంలో తిరుపతి రెడ్డి ప్రత్యేక పూజలు.

కొడంగల్ మండల్ ఫిబ్రవరి 26 జనసముద్రం న్యూస్.

కొడంగల్ పట్టణ శివారులోని గాడిబాయి శివాలయంలో శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం సీఎం రేవంత్ రెడ్డి సోదరుడు కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ తిరుపతిరెడ్డి కుటుంబ సమేతంగా శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ దైవచింతనను కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## గాడిబాయి శివాలయం లో మాజీ ఎమ్మెల్యే పట్నంనరేందర్ రెడ్డి ప్రత్యేక పూజలు



కొడంగల్ మండల్ ఫిబ్రవరి 26 జనసముద్రం న్యూస్. శివరాత్రి పర్వదినం సందర్భంగా కొడంగల్ పట్టణంలోని గాడిబాయి శివాలయం లో మాజీ శ్రీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి గారు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారిని దర్శించుకున్నారు. కొడంగల్ నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంబడి బిఆర్ఎస్ పార్టీ నాయకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధం : తాసిల్దార్ అద్దంకి నరేష్




జనసముద్రం న్యూస్ , పినపాక, ఫిబ్రవరి 26.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలంలో టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికకు సర్వం సిద్ధం చేశామని పినపాక తాసిల్దార్ అద్దంకి నరేష్ తెలియజేశారు. ఎన్నికల కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకున్నామని, పినపాకలో 35 మంది ఓటు హక్కును వినియోగించుకోనున్నారని తెలిపారు. టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలు ఉన్నందున 48 గంటలపాటు సైలెన్స్ పీరియడ్ అమలులో ఉంటుంది కావున సభలు, సమావేశాలు, రాజకీయపరమైన సంక్షిప్త సందేశాలు పంపడం పై నిషేధం విధించినట్లు తెలిపారు. సోషల్ మీడియాలో వచ్చే సందేశాలను నిశితంగా పర్యవేక్షిస్తున్నామని అన్నారు. ఉత్తర్వులు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే జిల్లా వ్యాప్తంగా ఓట్లను పరిశీలిస్తే పరిశీలిస్తే కొత్తగూడెం 180, చుంచుపల్లి 188, లక్ష్మీదేవిపల్లి 89, సుజాతనగర్ 63, పాల్వంచ 247,చండ్రుగొండ 17, అన్నపురెడ్డిపల్లి 20, ములకలపల్లి 26, అశ్వరావుపేట 47, దమ్మపేట 76, అశ్వాపురం 37, ఆళ్లపల్లి 13, మణుగూరు 122, కరకగూడెం 19, గుండాల 13, ఇల్లెందు 218, టేకులపల్లి 134, భద్రాచలం 253, దుమ్ముగూడెం 61, చర్ల 51, బూర్గంపాడులో 57 మంది ఓటర్లున్నారు.

## కుందా ఫౌండేషన్ చైర్మన్ ప్రతిభ ఆధ్వర్యంలో విద్యార్థులకు పారితోషకం,ప్రశంస పత్రాలు అందజేత





యాదాద్రి భువనగిరి జిల్లా
జనసముద్రం న్యూస్,(ఫిబ్రవరి.26)

భువనగిరి మండలం కుందా సత్యనారాయణ కళాధాం సకల దేవతల సన్నిధి దేవాలయంలో కుందా ఫౌండేషన్ ఆధ్వర్యంలో భువనగిరి,ఆలేరు,యాదగిరిగుట్ట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని విద్యార్థులకు స్కాలర్ షిప్ మరియు ప్రశంసా పత్రాలను కుందా ఫౌండేషన్ చైర్మన్ ప్రతిభ చేతుల మీదుగా ఉత్తీనులైన విద్యార్థులకు ఒక్కొక్కరి చొప్పున 10,000/- 25 మందికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ ప్రతిభ పాల్గొన్న మాట్లాడుతూ కృషి ఉంటే మనుషులు ఋషులవుతారు అనేదానికి నీ దర్శనం నేటి విద్యార్థుల ప్రతిభ మరియు చదువుపై వారికి ఉన్న శ్రద్ధలతో పాటు క్రీడలలోరాణించాలని,ఉన్నతశిఖరాలనుఅధిరోహించాలని ,కన్న తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని మంచి చదువుల ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు వస్తాయని విద్యార్థులకు సూచించారు. భవిష్యత్తులో ప్రభుత్వ కళాశాల మరియు పాఠశాలలో చదివే విద్యార్థులకు తమ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళల ఉంటాయని కుందా ఫౌండేషన్ చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కుందా హైమవతి,కుందా ప్రతాప్,కుందా ప్రతీక్,దన్యా,మేనేజర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా ఉమామహేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం



యాదాద్రి భువనగిరి జిల్లా
(ఫిబ్రవరి.26) జనసముద్రం న్యూస్

బీబీనగర్ మండలం మహాదేవపూర్ గ్రామంలో అక్కన్న మాదన్న దేవాలయంలో శ్రీ ఉమామహేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కావాడపు శివారెడ్డి,ధర్మకర్తలు దండెం ప్రభాకర్,గాండ్ల నాగేష్,దండెం రవీందర్,జశ్వంత్ సింగ్,మునిగళ్ళ కొండల్,కందాడి రవణమ్మ,మాజీ సర్పంచ్ దేవరకొండ వేణుగోపాల్,మాజీ ఆలయ కమిటీ చైర్మన్ ఆకుల శ్రీనివాస్,స్థానిక నాయకులు,వివిధ గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మాజీ మేయర్ అమర్ సింగ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పావని జంగయ్య యాదవ్




మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా
(ఫిబ్రవరి.26) జనసముద్రం న్యూస్

పిర్జాది గూడా మాజీ మేయర్ అమర్ సింగ్ జన్మదినం సందర్భంగా వారిని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఘట్కేసర్ మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్. ఈ కార్యక్రమం డీసీసీ కార్యదర్శి ఆంజనేయులు ఉపాధ్యక్షుడు నాగరాజు,మాజీ ఎంపీటీసీ కందుల కుమార్,నాయకులు దర్గా సుధాకర్ రెడ్డి,డొంకని శంకర్ గౌడ్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టాటా ఏస్ దగ్ధం



జనసముద్రం న్యూస్ భీమారం ఫిబ్రవరి 26 : ఆవుడం-భీమారం ప్రధాన రహదారి పై బూరుగుపల్లి వద్ద టాటా ఏస్ లో మంటలు వచ్చి దగ్ధం అయింది, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం నేన్నెల మండలం నుండి శివరాత్రిని పురస్కరించుకొని ప్రజలు కాళేశ్వరం పోవుచున్నట్టుగా ఒక్కసారిగా టాటా ఏసీ లో మంటలు రావడంతో ప్రయాణికులు అందరూ టాటా ఏసీ నుండి కిందికి దిగడం తో ప్రాణాపాయం తప్పిందన్నారు

## శైవ క్షేత్రాలను దర్శించుకున్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.

### - అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం.

జనసముద్రం న్యూస్ , పినపాక, ఫిబ్రవరి 26.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలంలోని సీతంపేట రాజరాజేశ్వర స్వామి ఆలయం,చింతల బయ్యారం ఉమా నీలకంఠేశ్వర స్వామి ఆలయాల్లో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శైవ క్షేత్రాలను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా చింతల బయ్యారం లోని ఉమా నీలకంఠేశ్వర స్వామి ఆలయ కమిటీ నిర్వాహకులు ఎమ్మెల్యే పాయం కు ఘన స్వాగతం పలికారు. అనంతరం నీలకంఠేశ్వర స్వామికి ప్రత్యేక పూజ అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే పాయం చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు పురాతనమైన శివాలయంగా పేరొందిన ఉమా నీలకంఠేశ్వర స్వామి గుడి గోదావరి పక్కనే ఉండటం చేత తమ గ్రామానికి పుష్కర ఘాటు, గుడి అవరణలో కళ్యాణ మంటపం, గుడి సమీపంలో సీసీ రోడ్లు మంజూరు చేయాలని, గుడి అభివృద్ధి చేయాలని కోరారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే పాయం, ఎన్నికల కోడ్ ముగియగానే ఆయా అభివృద్ధి పనుల కోసం కృషి చేస్తానన్నారు.



అనంతరం గొట్టెళ్ళ గ్రామం వద్ద ఉన్న శివాలయాన్ని దర్శించుకున్నారు. అక్కడి నుంచి సీతంపేట లో రాజరాజేశ్వర స్వామి దర్శనానికి విచ్చేసిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకి ఆలయ కమిటీ చైర్మన్ బండారు నరేందర్ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గుడికి ప్రహరీ గోడ నిర్మాణం చేయాలని కోరారు. సహకరించి, ఆలయ అభివృద్ధి కి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో పినపాక



మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొడిశాల రామనాథం, మాజీ వైస్ ఎంపీపీ కంది సుబ్బారెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గంగిరెడ్డి వెంకటరెడ్డి, వీ. లక్ష్మిరెడ్డి, ఎస్ తిరుపతి రెడ్డి, జీ శ్రీనివాసరెడ్డి, మాజీ సర్పంచులు తోలెం కళ్యాణి, కొర్సా కృష్ణం రాజు, ఆలయ కమిటీ నిర్వాహకులు పోనగంటి శివకృష్ణ, శ్రీను, సాంబశివరావు, ఖాదర్ బాబు, రాంబాబు, రాజేష్, అరే నవీన్, బండారు సాంబ, శ్రీను, శంకర్, సమ్మయ్య, గుట్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వేలాల గట్టు మల్లన్న ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి





జనసముద్రం న్యూస్ జైపూర్ ఫిబ్రవరి 26: మహాశివరాత్రి ని పురస్కరించుకొని జైపూర్ మండలం వేలాల గ్రామంలో ని గుట్ట పైన గల గట్టు మల్లన్న ఆలయానికి కాలినడకన చేరుకొని చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి-సరోజ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ మహాశివరాత్రిని పురస్కరించుకొని వేలాల గుట్టపైన గుట్ట కింద నిర్వహించే జాతరను విజయవంతం చేయాలని గత నెల 21న అన్ని శాఖల అధికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించడం జరిగిందన్నారు జాతరకు మూడు నుండి నాలుగు లక్షల మంది ప్రజలు వచ్చే అవకాశం ఉన్నందున దానికి తగ్గట్టుగా ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు, జాతరకు వచ్చే భక్తులు దేవుడిని దర్శనం చేసుకుని తిరిగి తమ ప్రాంతాలకు వెళ్లేటప్పుడు జాగ్రత్తగా వెళ్లాలన్నారు,

ఈ కార్యక్రమంలో జైపూర్ మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## తునికాకు సేకరణపై ప్రభుత్వ నిర్లక్ష్యం వీడాలి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 26

మహబూబాబాద్ జిల్లాలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసి, గిరిజన, ఇతర పేదలకు యాసింగి పంట వలె ప్రతి కుటుంబానికి పది నుంచి 25 వేల వరకు ఆదాయం వచ్చే తునికాకు సేకరణ పై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వేడాలనిసిపిఐ(ఎంఎల్ )మాస్ లైన్ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి పాయం చిన్న చంద్రన్న అన్నారు. పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నేడు మహబూబాబాద్ జిల్లా ఫారెస్ట్ అధికారికి ప్రతినిధి బృందంగా వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం చంద్రన్న మాట్లాడుతూ ప్రతి సంవత్సరం డిసెంబర్ లేదా జనవరి నెలలో టెండర్స్ ప్రక్రియ పూర్తి కావాల్సి ఉండగా నేటికీ దాని ఊసే లేదని అన్నారు. ఫిబ్రవరి నెలలో విస్తృతంగా మోడం కొట్టించటం వల్ల తునికాకు ఏపుగా,నాణ్యతగా వస్తుందని అన్నారు. ఏప్రిల్ నెలలో ఆకు సేకరణకు ఇబ్బందులు లేకుండా అధికారులకు ముందస్తు ప్రాణాళిక లేదని ఆయన ఆరోపించారు. పెరిగిన ధరలను దృష్టిలో పెట్టుకొని 50 ఆకుల కట్టకు 5 రూపాయలు చెల్లించాలని అన్నారు. కళ్ళలలో పనిచేసే ఇతర కూలీలకు గత రేట్లపై 25 శాతం పెంపు చేయాలన్నారు. ఆకు సేకరణ సందర్భంలో ప్రాణాలు కోల్పోయిన కూలీలకు 10 లక్షల




ఎక్స్గ్రేషియా గాయపడ్డ వారికి 2 లక్షల నష్టపరిహారం రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలని అన్నారు. అదేవిధంగా తునికాకు కల్లాల వద్ద నీడ నీరు వైద్య సౌకర్యం కల్పించాలని ఆయన కోరారు. బకాయిగా ఉన్న బోనస్ ను కూలీలకు వెంటనే చెల్లించి అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలని తెలియజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి, జిల్లా నాయకులు ముంజంపల్లి వీరన్న, బిల్లకంటే సూర్యం, అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఉమ్మ గాని సత్యం, అఖిలభారత ఐక్య రైతు సంఘం( ఏ ఐ యు కె ఎస్ )జిల్లా ప్రధాన కార్యదర్శి ఫైండ్ల యాకయ్య,( ఏఐపీకేఎస్ ) రైతు సంఘం జిల్లా నాయకులు కంగాల పాపయ్య, ముద్రబోయిన కొమ్మాలు లతోపాటు మాజీ సర్పంచ్ జక్క లక్ష్మయ్య, పాపయ్య తదితరులు పాల్గొన్నారు. స్పందించిన జిల్లా ఫారెస్ట్ అధికారి ఈ టెండర్ ప్రక్రియ కొనసాగుతుందని పై డిమాండ్ల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు..

RNI:APTEL/2021/16151
జనసముద్రం న్యూస్
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Telugu Daily
जनसमुद्रम न्यूज Janasamudram News జన సముద్రం న్యూస్
విలేఖరులు కావలెను
జనసముద్రం న్యూస్ పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..
www.janasamudram.com
www.epaper.janasamudram.com
సంప్రదించండి..9494184136

# కురవి శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవాలయం ఆలయ కమిటీలో మానుకోట వాసులకు స్థానం కల్పించాలి

## - బోడ రమేష్ నాయక్ లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 26

మహబూబాబాద్:మహాశివరాత్రి సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రసిద్ధి చెందిన దేవాలయాలలో ఒకటైన మహబూబాబాద్ జిల్లాలోని కురవి మండలంలో ఉన్న శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయ కమిటీలో వచ్చే సంవత్సరం నుండి మహబూబాబాద్ జిల్లా వాసులకు స్థానం కల్పించాలని లంబాడి హక్కుల పోరాట సమితి మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్ నాయక్ కోరారు. మహబూబాబాద్ నియోజకవర్గంలో ఉన్నటువంటి వ్యవసాయ మార్కెట్ కమిటీ లో డోర్నకల్ నియోజకవర్గ వాసులకు స్థానం కల్పించిన విషయం తెలిసిందే. అదే విధంగా మహబూబాబాద్ జిల్లాలో ఉన్న కురవి వీరభద్ర స్వామి దేవాలయం ఆలయ కమిటీలో వచ్చే సంవత్సరం నుండి ఆలయ కమిటీ నియామకాలలో మహబూబాబాద్ జిల్లా కేంద్రమైన మానుకోట వాసులకు కూడా ప్రాధాన్యం ఇచ్చి ఆలయ కమిటీలో స్థానం కల్పించాలని కోరారు.

# సన్నగిరి వెంకటేశ్వర స్వామి ప్రత్యేక పూజలో పాల్గొని దర్శించుకున్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 26

స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని భువనగిరి శాసనసభ్యులు శ్రీ అనిల్ కుమార్ రెడ్డి ప్రత్యేక పూజలతో ఘనంగా సన్మానించి స్వామివారిని దర్శించుకున్నారు.

ఆలయానికి చేరుకున్న శాసనసభ్యులను కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త శ్రీమాన్ మానేపల్లి రామారావు మానేపల్లి గోపికృష్ణ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శనం ఏర్పాట్లు గావించి వేద వేద పండితులతో వారికి ఆశీర్వాదములతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో



ఏఎంసీ చైర్మన్ రేఖ బాబురావు, లు గుర్రాల శ్రీనివాస్ గ్యాస్ చిన్న, పల్లెల యాదగిరి, వెంకటేష్



పకీర్ కొండల్ రెడ్డి వెంట ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.




H.O. Mobile : 9494184136
జనసముద్రం ప్రతి అక్షరం జనం కోసం న్యూస్
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

# మాజీ మేయర్ అమర్ సింగ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తుంగతుర్తి రవి







మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా
(ఫిబ్రవరి. 26)జనసముద్రం న్యూస్

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ అమర్ సింగ్ జన్మదినాన్ని పురస్కరించుకొని,ఆయన నివాసంలో నిర్వహించిన జన్మదిన వేడుకలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి పాల్గొని మాజీ మేయర్ అమర్ సింగ్ కి శాలువాతోసత్కరించి,జన్మదినశుభాకాంక్షలుతెలియజేస్తూ, ఆయన ఆరోగ్యంగా,సుఖసంతోషాలతో సుదీర్ఘ కాలం ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ జన్మదిన వేడుకలో కొల్తూరు సాయి,నీలారపు అయిలయ్య యాదవ్,బోడిగె ఉదయ్ రాజ్ గౌడ్,జలగం శరత్ గౌడ్,ప్రశాంత్,వెంకటేష్‌గౌడ్,యాసారంసాయి,శ్రీకాంత్,రవియాదవ్,నవీన్‌తదితరులుపాల్గొనిజన్మదినశుభాకాంక్షలు తెలియజేశారు.

# శ్రీ రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న మేడ్చల్ కాంగ్రెస్ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్





మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఫిబ్రవరి. 26)
జనసముద్రం న్యూస్ మేడ్చల్:-

శివరాత్రిబ్రహోత్సవాలలోభాగంగామేడ్చల్‌మున్సిపాలిటీలో నెలకొని ఉన్న శ్రీ దక్షాయణి సమేత రామలింగేశ్వర స్వామిని టీపీసీసీ ఉపాధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ దర్శించుకున్నారు.

ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# శ్రీ లక్ష్మీ నారాయణ దేవాలయంలో శివపార్వతుల కళ్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే



జనసముద్రం న్యూస్ (ఫిబ్రవరి. 26)

భువనగిరి పట్టణంలో హనుమాన్ వాడలో శివపార్వతుల కల్యాణోత్సవం అంగరంగ వైభవంగాబ్రహ్మాండంగా కళ్యాణంజరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి ఎమ్మెల్యేకుంభం అనిల్ కుమార్ రెడ్డి అలాగే స్థానిక నాయకులు శ్రీ లక్ష్మీనారాయణ స్వామి టెంపుల్ చైర్మన్ k కుక్కదువు అశోక్ వ్యాపారవేత దిద్ది కాడి నర్సింగ్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజ్ నరాల శ్రీనివాస్ యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు జంగిటి వినోద్ మహిపాల్ రెడ్డి ధర్మకర్తలు పంతులు కోటేశ్వర శర్మ ఆకుల శివ కానుగంటి ప్రేమ్ కుమార్ బాలరాజ్ జ్యోతి టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్ ఒడిసెల కృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# సోమేశ్వరం స్వామి ఆలయంలో ఘనంగా మహాశివరాత్రి పూజలు



జన సముద్రం న్యూస్

చిన్న శంకరంపేట మండలం ఫిబ్రవరి 26 మెదక్ జిల్లా చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని సోమేశ్వర స్వామి ఆలయంలో పూజారి సంగమేశ్వర శర్మ ఆధ్వర్యంలో మహాశివరాత్రి పురస్కరించుకొని ఉదయం మహేశ్వరుడికి జలాభిషేకం చేశారు. గణపతి పూజ, పుణ్యవచనం, అంకురార్పణ, నిర్వహించారు. 111 మంది జంటలతో అభిషేకం నిర్వహించామని ఆలయ పూజారి సంగమేశ్వర శర్మ తెలిపారు.

కార్యక్రమంలో చిన్న శంకరంపేట పట్టణ తాజా మాజీ సర్పంచ్ రాజిరెడ్డి, జీవన్, రాజు తదితరులు పాల్గొన్నారు.